**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 24-10-2016.**

# దీపావళి బాణాసంచా విక్రయించే వ్యాపారస్థులకు నిభంధనలు

దీపావళి పండుగ సందర్భంగా విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో బాణాసంచా సామాగ్రిని విక్రయించే వారు ఎవనైనా తప్పనిసరిగా ముందస్తు పోలీసు అనుమతి పొందాలి. పోలీస్ అనుమతి పొందేందుకు విజయవాడ పోలీస్ కమీషనర్ వారి కార్యాలయం నందున్న యు.పి.ఎస్.సి. (యూనిఫైడ్ పోలీస్ సర్వీస్ సెంటర్) నందు దరఖాస్తులు సమర్పించాలి. దీపావళి బాణాసంచా సామాగ్రి విక్రయించుకునేందుకు అనుమతి ఉన్న బహిరంగా ప్రదేశాల్లో మినహా షాపింగ్ మాల్స్, సినిమా థియేటర్లు, జనసమర్ధం ఉన్న రద్దీ ప్రదేశాలు, నివాస గృహాలకు సమీపంలో మరియు రోడ్లమీద తోపుడు బండ్లపై బాణాసంచా సామాగ్రి విక్రయించరాదు.

**<u>ఈ క్రింది తెలిపిన నిబంధనలను దీపావళి బాణసంచా వ్యాపారస్తులు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు తప్పనిసరిగా పాటించాలి.</u>**

1) వ్యాపారస్థులు తప్పనిసరిగా పోలీసుల వద్ద అర్జీచేయు సమయంలో ఈ క్రింది తెలిపిన డాక్యుమెంట్లను తప్పనిసరిగా జతపరచాలి.

ఎ. మున్సిపల్ కార్పోరేషన్ / పంచాయితీ వారి వద్ద నుండి తీసుకున్న నో అబ్జెక్షన్ లెటర్.

బి. అగ్నిమాపక శాఖ వారి తరపు నుండి తీసుకున్న పర్మిషన్ లెటర్.

సి. విద్యూత్ శాఖ వారి తరపు నుండి తీసుకున్న పర్మిషన్ లెటర్.

డి. మున్సిపల్ కార్పోరేషన్ / పంచాయితీ వారిచే అనుమతి పొందిన స్టాల్ ప్లాన్‌ను తప్పనిసరిగా జతపరచాలి.

ఇ. గత సంవత్సరంలో ఇచ్చినటువంటి లైసెన్స్ జిరాక్స్‌ను జతపరచాలి.

ఎఫ్. షాపు ఏర్పాటు చేసుకునే స్థలం ప్రవేటు స్థలం అయితే ఆ స్థల యజమాని వద్దనుండి అనుమతి పత్రం తీసుకుని జతపరచవలెను.

2) బహిరంగ ప్రదేశాలలో మాత్రమే షాపులను ఏర్పాటు చేసుకోవాలి మరియు చుట్టుప్రక్కల పరిశుభ్రతను పాటించాలి.

3) వ్యాపారస్థులు బాణాసంచాను ఉంచేందుకు మంట అంటుకోని మెటిరియల్స్ (జింక్, సిమెంటు ఇనుప తో తయారు చేసిన రేకులు) తో షెడ్లను ఏర్పాటు చేసుకోవాలి.

4) 18సంవత్సరాల లోపు వయస్సువారిని షాపులలో పనిచేయు నిమిత్తం నియమించరాదు.

5) ప్రతి షెడ్ వద్ద 400లీటర్ల నీరు మరియు ఇసుక బకెట్లు ముందు జాగ్రత్త చర్యగా ఉంచుకోవాలి.

6) ఏర్పాటు చేసుకొను షెడ్‌కి షెడ్‌కి మద్య 3 మీటర్ల దూరం మరియు జనావాసాలకు 50 మీటర్ల దూరం ఉండేటట్లు చూసుకోవాలి.

7) ఏర్పాటు చేసుకొను షాపులలో ఎటువంటి నూనే, గ్యాస్ దీపాలు మరియు క్యాండిల్స్‌లను ఉపయోగించరాదు.

8) చైనా తయారి బాణాసంచాను లేదా ఇతర అనధికార బాణాసంచాను షాపుల యందు విక్రయించరాదు.

9) నోస్మోకింగ్ బోర్డులను మరియు అత్యవసర నెంబర్లయిన ఫైర్‌కంట్రోల్ నెం (101), పోలీస్ కంట్రోల్ రూం నెం(100), అంబులెన్సు నెంబర్లను (108) తెలుగు మరియు ఇంగ్లిషు బాషలలో ఏర్పాటు చేసుకోవాలి.

**(మిగిలిన 2వ పేజిలో..)**

10) పోలీసు, అగ్నిమాపక శాఖవారు మరియు విద్యుత్ శాఖ వారు ఇచ్చిన సూచనలను మరియు నిబంధనలను తప్పక పాటించాలి.

11) నిరంతరం (24 గంటలూ) షాపు ఏర్పాటు చేసుకున్న సంబంధికులు తప్పనిసరిగా షాపు నందు ఉండి పర్యవేక్షిస్తూ ఉండాలి.

12) నిబంధనలకు విరుద్ధంగా మరియు నిబంధనలను పాటించకుండా వ్యాపారం నిర్వహించిన వారిపై ఎక్స్‌ప్లోజివ్ యాక్ట్ –2008 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

13) బాణాసంచాను నిల్వఉంచు గూడౌన్‌ల వద్ద తగినన్ని భద్రతా చర్యలు తీసుకోవాలి. గూడౌన్ల చుట్టు ప్రక్కల ఉన్న నివాసితులకు ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా చర్యలు చేపట్టాలి.

కావున అనుమతి ఉన్న ప్రదేశాల్లో మినహా రద్దీ ప్రదేశాలైన షాపింగ్ మాల్స్, సినిమా థియేటర్లు, నివాస గృహాలకు సమీపంలో మరియు రోడ్లమీద తోపుడు బండ్లపై బాణాసంచా విక్రయించే వ్యక్తులపై మరియు పోలీస్ అనుమతి పొందకుండా దీపావళి బాణాసంచా సామాగ్రి విక్రయించే వ్యక్తులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు బాణాసంచా సామాగ్రి సీజ్ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాము.

**పోలీస్ కమీషనర్**
**విజయవాడ సిటీ.**